F.No.M 3152. Estd. 1930

జమీన్ రైతు

THE ZAMIN RYOT

THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)

సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 17 సంచిక 25	శుక్రవారం - 21-6-46 - నెల్లూరు.	వెల 0—1—6

ఆయుష్మాన్ భవ!



ఇంగ్లాండునుండి సురక్షితంగా మాతృభూమిలో అడుగుపెట్టిన ఆంధ్రరాష్ట్రాధిపతి

ఆచార్య రంగాగారికిదే మాహృదయపూర్వక సుస్వాగతము!

తమకొరకు నిరీక్షిస్తున్న తక్షణసమస్యలు.

1. ఆంధ్రకాంగ్రెసువర్గాలనందరిని, ఆంధ్రప్రజలనందరిని, సమైక్యపరచి ప్రకాశంమంత్రి వర్గాన్ని ప్రజాభ్యుదయ కార్యకలాపాలు చేయించుట—

2. జమీందారీపద్ధతి రద్దునుగూర్చి భారతనాయకులతో సంప్రదించి వెంటనే మన రాష్ట్రములో శాసనము చేయుటకు కృషిచేయుట—

3. అధికాహారోత్పత్తి, ఆహార ధాన్యసేకరణ, పంపకం, గుడ్డ, వ్యవసాయపనిముట్లు, ఎరువులు మున్నగు విషయాలలో అవసరమైన మార్పులు.

4. ఉంటాలు—గ్రామ మార్కెటింగు నిర్మాణ కార్యాచరణ పథకాలిచ్చి వెంటనే చేయించుట ఇవి తమ కొఱకెదురుచూచుచున్న తక్షణ సమస్యలు.

లోకాభిరామాయణం.

మంది జ గ న్నా థం.	* కాశ్మీర్ ఉద్యమం — పామీదత్ ఉవాచ * గిరి సుభాషితాలు — కామ్రేడ్ అల్లీధర్మపన్నాలు.

కాశ్మీర్ ప్రజాఉద్యమం—మరికొన్ని వివరాలు.

కాశ్మీర్ ప్రజా ఉద్యమాన్నిగూర్చి, దాని నాయకుడైన షేక్ అబ్దుల్లానుగూర్చి మరికొన్ని వివరాలు తెలియవచ్చినవి. 1931 లో కాశ్మీరంలో బయలుదేరిన గగ్గోలుఫలితంగా గ్లాన్సీకమిషన్ నియామకమై పాక్షికమైన స్వాతంత్ర్యాన్ని కొంతవరకు కల్గిస్తూ, శాసనసభకునిర్మించే ఒక రాజ్యాంగం దరిమిలాన ఏర్పడింది. అలీఘర్ విశ్వవిద్యాలయంనుంచి అప్పుడే సంస్థానంచేరిన షేక్ అబ్దుల్లాను ప్రజా ఉద్యమం ఆకర్షించింది.

1932 లో జమ్ము - కాశ్మీర్ (రెండు ప్రాంతాలు కాశ్మీర్ సంస్థానంలోనే) ముస్లింమహాసంస్థను అబ్దుల్లాజీ స్థాపనచేసినారు. సంస్థానపరిపాలకులు హిందువులు, ప్రజానీకం నూటికి 70 వంతులు ముస్లిములు కావడంచేత, సహజంగా ప్రజాఉద్యమం ముస్లిం మహాసంస్థగా ఉద్భవించింది. పేరు ఏమైనప్పటికీ, సంస్థ కార్యక్రమం అభ్యుదయ—ఆర్థిక—ప్రజాతంత్ర విధానాన్ని పురస్కరించుకొనేవుండేది. కార్యక్రమానికిమూలం ఆర్థికంకాని మతవిషయకంకాదు. షేక్ అబ్దుల్లాపడుకుబడి ఈ ఉద్యమం ద్వారా మిన్నుముట్టింది. తనకుగల్గిన ఈశక్తినంతా నద్వినియోగించి సంస్థను పరిపూర్ణంగా జాతీయంచేశారు. జమ్ము—కాశ్మీర్ ముస్లింమహాసంస్థ, జమ్ము-కాశ్మీర్ జాతీయ మహాసంస్థగా 1938 లో నిర్మాణమైనది. ఆ తర్వాత మౌల్వీ ఉసఫ్‌షా నాయకత్వాన ప్రత్యేకంగా ముస్లిం సంస్థ ఒకటి ఏర్పడింది. ఏకధారం నినాదానికి కట్టుబడి గట్టిగా నిల్చినవారు షేక్ అబ్దుల్లాజీ. కాశ్మీరం నేటివరకు జే-పాకిస్తాన్‌గా వున్నదంటే, అందుకు ముఖ్యకారకుడు అబ్దుల్లాజీ యని నమ్మండి.

అందుకనే అబ్దుల్లాజీ సంస్థకు కాంగ్రెస్ పొందు కుదిరింది. కాశ్మీర్ ముస్లింసంస్థకు జిన్నాసాహెబ్ ఆశీస్సులు లభ్యమైనవి. 'పదకొండు మాసాలనుంచి జైలుపెట్టుకు కూర్చుని' అబ్దుల్లాజీ బృందంపై సంస్థాన ప్రధాని కాక్ దాబు పెట్టించారు. అందుచేత అకస్మాత్తుగా అబ్దుల్లాజీ ఇందులో తెచ్చిపెట్టిన ప్రమాదమేమీలేదు. సంస్థానంవేసిన ఈదెబ్బను కాచుకుని, మీదటికి కర్తవ్యం ఆలోచించగల ప్రాజ్ఞుడు అబ్దుల్లాజీ నాయకుడై వుండగా, కాశ్మీర్ ప్రజాఉద్యమానికి భయంనాస్తి. అబ్దుల్లాజీ అండన కాంగ్రెస్ మహాసంస్థ ఉండగా అధికారేనహీ.

జోషీముఠావారిషేషాలు....

నిజమేనా ఈమాట! బాయీపామీదత్ బొంబై నగరంలో సుందర్బాయి మందిరంలో ఉపన్యసించేముందుగా, " విదిర-జాతీయ-భారత కార్మికవర్గపక్షాన" లెయ్యాజోషీ తన నాయకుని ఆహ్వానింపగా,—

ఉపన్యాస ప్రారంభంలోనే బాయీ పా మీ ద త్ భారతదేశాన్ని ఈవిధంగా వర్ణించినాదట: 'స్వతంత్ర కాశ్మీర నిల్చి లేదే ఒకజాతి తప్పక తన సమస్యలను పరిష్కరించుకుంటుంది.'

ఇంతటితో పోలేదు. ఆగండి. అన్నయ్య దత్ అన్నాడట: 'ఇండియాలోని కొన్నిప్రాంతాలలో నివసించే ప్రత్యేక జాతీయఖండాల జాతీయోద్యమంగా ముస్లింలీగును పరిగణించరాదు. హిందూమహాసభ హిందువులను సంఘటించే పద్ధతిని అవలంభించి, ముస్లిములను ముస్లిములుగా సంఘటనచేస్తున్న మత సంస్థ ముస్లింలీగ్. జాతికాక మతం ప్రధానంగా ఎంచి, ముస్లిమ్‌ప్రభుత్వాన్ని స్థాపించడం పాకిస్తాన్ ఉద్యమతత్వం.'

అన్నయ్యా, దత్తూ, ఇంకా ఏమన్నావ్? వినరా, నాయన. బుద్ధిగల్గిన భారతవీరకుమారా అని దత్తన్నయ్య చెప్పినముక్కలు నాల్గు యివిగో:

'ఇటలీ, స్పెయిన్, ఫ్రాన్సు, ఆస్ట్రియా దేశస్థులను కాథలిక్ జాతివారనిపిలవడం ఎంతసబబో మోలించండి. ముస్లిం జాతీయఖండాలు అని పేర్కొనడం అంతే సబబుగావుంటుందని తోస్తుంది. అది సరియైన మాటకాదని సందేహిస్తున్నాను.'

మరిక, ఇన్నాళ్లా స్వయంనిర్ణయం, జాతీయఖండా రావాలుచేసిన మన మాస్కో మానసపుత్రులు పల్కినవన్నీ కల్లలేనా, అన్నయ్యా, దత్తూ!

జోషీముఠావారి వేషాలయేమిటో, దేవుడికే మీకు తెలియందయా....

పనివారల తగ్గించే ప్రశ్నేలేదు — గిరి.

రైల్వే వర్కర్ల సమ్మెను నివారింపడానికి గిరిగారు సూచించినమార్గం ఒకటే ఉపాయం. రెండు సంవత్సరాలక్రితంనుంచీ, ఆయన రైల్వేబోర్డుకు, ఇండియా ప్రభుత్వానికి చిలకకుచెప్పినట్లు చెప్పినారు. 'తెలుసుకురా, చెబితేవు, పనివారలకు వృత్తులు కల్పించేమార్గాలు అనేకం, ఇవిగో పనివారల పెద రేషన్ సూచనలు. వీటిలో ఏవి మీకు నమ్మకమైన వృత్తికి పనివారలకు వృత్తికలుగుతుంది. వారిని తీసివేయవలసిన అగత్యంలేదు.' రైల్వేబోర్డు వినేమిరా అన్నది. ఇప్పుడేమయింది? లోకులచేత చీవాట్లుతిని, ఒక్కొక్కటీ. ఒక్కొక్కటీ పనివారల కోర్కెలు న్యాయమని చెప్పినట్లు అంగీకరించక తప్పలేదు.

న్యాయపరిష్కారం ఆ కోర్కెలను విచారిస్తాడు. కాని, పనివారల తగ్గింపుసంగతి న్యాయపరిష్కర్త సముఖాన రైల్వేబోర్డు పెట్టదట.

పనివారల తగ్గించేప్రశ్న లేదు. వారిని ఏవిధంగా మరొకవృత్తిలో ప్రవేశపెట్టించడమనేదే న్యాయపరిష్కర్త నిర్ణయించవలసిన సమస్య అని గిరిగారు అంటున్నారు. ఈమాటవింటే మంచిది.

లేకుంటే తగ్గింపయిన పనివారలపొట్టలు కొట్టడమేగాక, దేశంలో అనేకవేలమంది మరణానికి రైల్వేబోర్డు కారణభూతం కావచ్చు. తస్మాత్, జాగ్రత, జాగ్రత!

కామ్రేడ్ అల్లీ కపటోపాయం.

బ్రిటిష్ కార్మికసభ మహాసభలో కామ్రేడ్ అల్లీ (అంతా కామ్రేడ్లే) గంభీరంగా ప్రకటించారు: 'ఇప్పుడైతే బ్రిటన్‌తో సంబంధం తెంచుకపోవడానికి స్వేచ్ఛనుయిచ్చే రాజ్యాంగ పథకాన్ని యిండియాకు ప్రసాదించాము. చూస్కో మా ఘనకార్యం!'

అ వ కా శం పూర్తికావడానికి దినగండం—నూరేండ్ల ఆయుస్సుగావున్నది. పాకిస్తాన్ ఇవ్వరాదు. అయితే లీగ్ తమపక్షంగావుండాలె, కనీసం కాంగ్రెసును దాగారిష్టేపక్షంగానైనా వుండాలె. అందుకని పథకంలో ఎ-బి-సీ-లు తాత్కాలిక ప్రభుత్వంలో కాంగ్రెసు—లీగ్ సమానత్వంవుంటే పరిపోతుంది అని బ్రిటిష్ ఇుద్ర దాగా ఆలోచించి ఎత్తువేసింది. అయిద్రకు ఎదురాయిద్రలు రేకొన్నవి. ఇద్రలన్నీ వేడెక్కిపోతున్నవి. బ్రిటిష్‌మంత్రుల తైలాయింపు నమ్మె పర్యవసానం ఏమవునో?

జమీందారీరద్దు యిప్పుడుకాదా?

అఖరుకు ప్రకాశం బిల్లేనా గతి?

కొంతంత రాగంచేసి సమ్మతీయులో అన్నట్లు ఇన్నాళ్లా ఏమేమో మనం ప్రగల్భాలుగొట్టే విషయం కడకు తుస్సుమనబోతున్నది.

జమీందారీబిల్లునుగూర్చి నమ్మకమైన వర్గాలద్వారా విచారించగా జమీందారీ రద్దుబిల్లు యిప్పుడురాదని, వెనకటి ప్రకాశంకమిటీసూచనల ననుసరించి ఎస్టేట్సుల్యాండుయాక్టు సవరణబిల్లుమాత్రం అక్టోబరు సెషనులో ప్రవేశపెడతారనీ తెలుస్తుంది.

దీనిప్రకారం 1801 నం॥పు శిస్తులు విధింపబడతాయి. ఈబిల్లుప్రకారం వెంకటగిరి, కార్వేటినగరం, కాళహస్తి ప్రాంతాలకు తగినంత లాభముండదు. ఈ ఎస్టేట్లు అనాటికి ప్యూడలిజం పద్ధతిలో యెన్నో దౌష్ట్యాలు, అక్రమాలు, అన్యాయాలకు లోనైయున్నవి. కావున యీ ఎస్టేట్లవిషయంలో తృప్తికరమైన లాభంజరగదు. పైపెచ్చు అహర్నిశం రన మాన ప్రాణాలు ధారబోసి కోర్టులలో దెబ్బలాడవలసి వస్తుంది.

గతపర్యాయం ప్రకాశం కమిటీరిపోర్టుకు అవసరం. విలువవున్నదిగాని యీనాడు అమోదనీయ చాలవు. అమాట ప్రకాశంపంతులే ఎన్నోసభల్లో చెప్పారుగూడ. అసలు ఎస్టేట్సుల్యాండుయాక్టు సవరణ లనేవే పనికిరావు.

వెంటనే జమీందారీపద్ధతి రద్దుకు శాసనంకావాలె. ఈలోపల వెంటనే జమీందారుల దౌష్ట్యపాలనను, చేతగాని పాలనను, చండాలపు పాలనను తప్పించి ఆయాకలెక్టర్ల క్రిందబెట్టి పాతలెక్కలాధారాల రివిజన్, కొత్తవాటి నిర్మాణము, కంచెలలో పశువులు ఉచితంగా మేపుకొనుట, పచ్చిఆకు ఎరువు ఉచితంగా తెచ్చుకొనువసతులుగల్పించి వ్యవసాయకుని ప్రోత్సహించి ఈఉపద్రవంలో అధికాహారోత్పత్తికి దోహదమివ్వవలెను.

కావున జమీన్‌రైతులంతా మేల్కొని ఐక్యంతో తక్షణం ఆందోళనసాగించి తగుకృషి చేయుట అత్యవసరము. —మాప్రత్యేకవిలేఖరి.

పోస్టుకార్డు జూలై 1 తేదినుండి 0-0-6 చేయబడింది. ఆ తేదినుండి 0-0-9 కార్డున్నవారు పోస్టాపీసులో వాప్పుయిచ్చి అర్ధణాకార్డులు కొనుక్కోవచ్చును.

నేతాజీ అరెస్టు యత్నమా?

భారతదేశానికి సమీపంలో ఎక్కడనో సుభాస్‌బోసువున్నారని, ఆయనను అరెస్టుచేయుటకై యిండియా ప్రభుత్వం తీవ్రయత్నం చేస్తున్నదట. శరత్‌బాబు కేంద్రప్రభుత్వంలో వుంటే యీ అరెస్టు వివరాలు ఆయనకుతెలుస్తవని, అందువలననే ఆయనను తాత్కాలిక ప్రభుత్వ సభ్యుల పట్టీలోనుండి వైస్రాయి తొలగించాడని వార్త.

నేతాజీ యిటీవలలో పైనా ఇండియా ఎల్లల్లో కనపడ్డాడని, ఆయనను పట్టుకోను సి.ఐ.డి. లు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని, ఆపనికే అనుభవజ్ఞులైన 4 గురు స్కాట్లండు సి.ఐ.డి. పుద్యోగులను మనదేశం పిలిపించనున్నారని యిది వరకు వార్తలు వచ్చినవి.

ది మెట్రో పాలిటన్

ఇన్సూరెన్సు కంపెని, లిమిటెడ్.

(హెడ్ ఆఫీస్: కలకత్తా)

ప్రతిసంవత్సరము మెట్రోపాలిటన్ ముందంజవేయుచున్నది.

ఇనసాటి కంపెనీలకంటె యెక్కువ అభివృద్ధి సూచించుచున్నది.

1945 లో క్రొత్తవ్యాపారము రు: 3,20,00,000 లు మించియున్నది.

మిక్కిలి అభివృద్ధిగల ఈ కంపెనీలో జీవిత భీమా చేసి దానియొక్క క్షేమములో పాల్గొనండి.

ఆకర్షణీయమైన షరతులపై ప్రతినిధులకు సౌకర్యము లొసంగబడును.

వివరములకు

శ్రీ జి. సింహాద్రిరావుగారు ఆర్గనైజర్ కందుకూరు — నెల్లూరుజిల్లా.

లేక

మద్రాసు బ్రాంచ్ 52-53 తంబుశెట్టివీధి జి. టి. మద్రాస్.

నాకుమారుడు కనపడలేదు.

నాకుమారుడు, సుందరరామయ్య అను 10 సం॥ పిల్లవాడు ఇల్లువదలిపెట్టి 10 రోజులైనాడు వెళ్లాడు. వాడు కొంచెం చామనఛాయగా, సన్నగా, సన్నని ముఖము కలిగియుంటాడు. వదరు పిల్లవాని జాడ నాకు తెలిపిన తగిన బహుమానం యిస్తాను.

కాళహమూరి సుబ్బయ్య,
దగదర్తి,
అల్లూరుపోస్టు - నెల్లూరుజిల్లా.

కనిగిరి డి. ము. కోర్టులో
స్మాలు 111/46.

వాది:—సూరా సత్యనారాయణ.

ప్రతివాదులు:— 1. షైకు నన్నేసాహెబు. 2. అ. చిన నన్నేసాహెబు. 3. షైకు చత్రమ్మ. 4. షైకు నన్నూబి. 5. షైకు నన్నెమ్మ. 6. శేకు వల్లియాబి. 1 to 4 కురిచేడు. 5. గుంటూరు. 6. మన్నెంవారిపల్లె మార్కాపురంతాలూకా.

సూరా గురవయ్యపేర లేటు షైకు కాదరుసాహెబు వ్రాయించియిచ్చిన ప్రాంసరీనోటుబాకీకు 160 రూపాయిలు రాబట్టుకొనుటకు వాది మీపయిన యీ దావా చేసియున్నారు. యింతువిషయమై మీకేమైనా ఆక్షేపణయున్నయెడల 8—7—46 తేది పగలు 10 గంటలకు హాజరయి తెలుపుకోవలసినది.

వరగంటి నరశింగరావు,
వాదివకీలు.

కాకర్ల కామాక్షియ్యగారి
పక్షవాత నివారిణి డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, రుద్రవాతం, వణుకు, తిమ్మెర్లను త్వరలో స్వాధీనపరచును. డా॥ కాకర్ల కామాక్షియ్యగారి ఫోటో (ట్రేడ్ మార్కు)గల ఔషధము మాత్రమే వాడుడు. ఇంతకు మించిన మరి ప్రపంచములో లేదు.

8 రోజులకు ఔషధముల సెట్ రూ. 7—0—0. ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య,
నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,
183 కాకర్లవారివీధి, నెల్లూరు.

మన వి

ఆనందసుధ — సమస్త వ్యాధులకు 8 లాం సీసా రు 3—0—0.

*

ఆరోగ్యసుధ — సమస్త సెగ వ్యాధులకు మేహములకు 60 మాత్రలు రు 4—0—0.


*

స్త్రీసుధ — స్త్రీల సమస్త వ్యాధులకు 60 మాత్రలు రు 4—0—0.


Note:- మా 260 పేజీల మందులను మీ గ్రంధములను చూచినను మా ఏజంట్లు అందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగా నుండును.

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి & సన్సు, రాజమండ్రి :: (M. S. M. RY.)

అన్నిదంత చికిత్సలకు -
- పండ్లు కట్టుకొనుటకు



ఆంధ్ర దంత వైద్యాలయము,
ట్రంకురోడ్డు, నెల్లూరు



పెళ్లికట్నాలు రు 20 లు.

జగదేవిపేట శ్రీ తిక్కవరపు వెంకటరెడ్డిగారి తనయ కమలావతికిని, కొత్తూరు శ్రీ గుమ్మవాటి సుబ్బరామరెడ్డి కుమారుడు బాలకృష్ణారెడ్డిగారికిని 9 తేది వ తిరువాళిలోజరిగిన వివాహసందర్భంలో వధువుపక్షన 10 రూ. ముట్టెను.

శ్రీ శంకర (హోటలు) రామమూర్తి తన పెంపుడు కుమార్తె మస్తానమ్మకును, శ్రీ యరగవలోయున వెంకటసుబ్బయ్య తమ్ముడు రామయ్యగారికిని 21 వ తేది నెల్లూరులో తనవసతిగృహాన జరిగిన వివాహాన్ని పురస్కరించుకుని వధువుపక్షన జమీన్ రైతుకు కానుకగా 10 రూ. యిచ్చి పత్రికానిర్వాహకులు సాయపడ్డందుకు కృతజ్ఞులము. వధూవరులకు మా శుభాశీస్సులు.

నెల్లూరు వెంకట్రామానాయుడు,
పత్రికాధికారి.

జమీన్ రైతు

21—6—46 :: శుక్రవారం.

అశ్రుతర్పణ.

79 సంగల వృద్ధుపు కళాప్రపూర్ణ చిలకమర్తి లక్ష్మీనరసింహకవిగారు గత 17 తేది దివంగతులైనారని తెలుపుటకు విచారించుచున్నాము.

వీరేశలింగం పంతులు శకంలో ఆంధ్రదేశాన్ని ఉజ్జ్వలితంలాచిన ఉద్యమాల్లో ప్రకాశించిన వ్యక్తులలో పంతులుగారొకరు.

కవిగా, నాటకకర్తగా, ఇతిహాసకుడుగా, ఆంధ్రదేశంలో వీరిపేరు శాశ్వతంగా నిలుస్తుంది. వీరి పద్యరచన ధారాళమై, మధురమై, నాతికఠినమై, రసవాహినిగా ప్రవహిస్తుంది.

ఏదేశంలోగాని తమకవుల, నాయకుల గుర్తించనిజాతినిర్వీర్యమైపతనమైపోతుంది.

ప్రత్యేకంగా ఒకదినమును నిర్ణయించి యావదాంధ్రలోకం యీఅమరకవిని అశ్రుతర్పణతో పూజించి ధన్యముగాంచుగాక.

ప్రతిష్టంభన.

మూడు మాసములనుండి అమాత్యత్రయము నడుపుచుండిన రాజకీయదౌత్యం చరమఘట్టంలోకి వచ్చింది.

పెద్ద రాజకీయపక్షాలు రెండు ఏకాభిప్రాయంతో నిర్ణయం చేయలేకపోవడం, వివర రాజప్రతినిధి తానే తాత్కాలికప్రభుత్వ నిర్మాణమునకు పూనుకోవడం జరిగింది.

కాని తాను వ్యక్తులను నిర్ణయించుటలో నిష్పాక్షికతపోయి, పక్షపాతంలో గూడ ప్రతీకారచర్యగా ఏర్పడ్డది. ఒకపక్షాన్ని పైనవేసుకొని మరొకపక్షాన్ని క్రిందికితోసినట్లయింది.

తాత్కాలిక ప్రభుత్వంలో లీగుకు కాంగ్రెసుకు సమానప్రాతినిధ్యమివ్వడం, జాతీయ మస్లిముకు నొకరినిగూడ నియమించకపోవడం, కావలెనని శరత్ బాబుపేరును తొలగించి ఒరిస్సా ప్రధానిపేరు చేర్చడం, పరిషత్తులో జాతీయ మస్లించే ఓడింపబడిన లీగుసభ్యుని చేర్చడం, ఇంజనీరును యిరికించడం ఇవి మరీ కాంగ్రేసు హృదయాన్ని కలిచివేసినవి.

ఇందుపై తాము చేరడమా చేరకపోవడమా అనే విషయాలనుగూర్చి కాంగ్రెస్ కార్యసంఘం తీవ్రంగా ఆలోచిస్తున్నది. అలావాని మహాత్మాజీ హృదయము షైతము జాతీయముస్లిముకు అవకాశమివ్వక పోవడానిగూర్చి కుమిలిపోతున్నది. కాంగ్రెసు కార్యసంఘం యిదిమిద్దమని తుదినిర్ణయాన్ని యింకా తేల్చలేదు. బహుశా రేపు తేల్చవచ్చు.

శరత్ బాబు పేరును చేర్చుట, ఒక జాతీయ ముస్లిముకైనా అవకాశమిచ్చుట, మున్నగుచిన్న కోర్కెలనైనా నెరవేర్చి కాంగ్రెసు అర్థించుచున్న సహకారాన్ని ప్రభుత్వము స్వీకరించుట ఉచితమని హెచ్చరించుచున్నాము.

అమాత్యుల ప్రణాళిక - ప్రతిబంధకాలు.

జాతీయ ముస్లిముల త్యాగము

ప్రధాన సూత్రాలకు భంగకరమైనా కాంగ్రెసు స్వరాజ్యప్రాప్తి అలస్యము కాకుండుటకు అంగీకరించవలయుకొన్నదా?

జిన్నా పట్టుదల తాత్కాలికంగా నెగ్గింది.

గాంధి మహాత్ముని నిరోధము - కాంగ్రెసు కార్యవర్గ సమాలోచనలు.

దీన్ని ప్ర జా ళి క ను ఆమోదింపనుండగా, మరల గాంధిజీ తెలిపిన ఆక్షేపణలు—ఇంజనీరు నియామకము—జాతీయముస్లిం సభ్యత్వము—వీటి వల్ల నిర్ణయము వాయిదాపడినది.

అంగీకారసూచనలు దూరమైపోయినవి.

కాంగ్రెసు—లీగులకు సామరస్యం పొసగేటట్లులేదు.

నెహ్రూ కాశ్మీరమునుండివచ్చువరకు కాంగ్రెసు కార్యవర్గ విరామము.

భారత రాజకీయ ప్రధానపక్షాలు కాంగ్రెసు లీగులు బ్రిటిషు మంత్రుల సూచనలను అంగీకరించి, ఇరువురు సఖ్యతకురానందున, రాజ్యాంగ నిర్మాణమునందు బ్రిటిషు మంత్రులు ఇప్పుడు తాత్కాలిక కేంద్రప్రభుత్వ నిర్మాణమునందును వైస్రాయి తమ తమ నిర్ణయాల (అవార్డు—తప్పక అంగీకరింపవలసినది) ప్రకటించిరి. వీటిలో చాలా లోపాలు ప్రతిబంధకాలు ఉన్నప్పటికి ఇరుపక్షాలు అంగీకరించినవి. ఈ రాజీమార్గంలో మంచిచెడ్డలు పరుగు పేకలవలెనున్నవి

రాజ్యాంగనిర్మాణము.

భవిష్యత్ ప్రణాళికనుగూర్చి సాకల్యమైనచర్చలు జరిగినవి. అందు ముఖ్యంగా లీగుకు వ్యతిరేకము. పాకిస్థానం తూష్ణీకృతం చేయబడింది. కాని పురోగమనాన్ని నిరోధించేఅధికారం జిన్నాకు పూజచెల్లినారు కాబట్టి వారు అంగీకరింపక తప్పిందికాదు.

లీగు వాదము

రాష్ట్రాలు వర్గాలనుండి విడిపోయ్యేహక్కు, రెండు కేంద్రాలు తమకు యివ్వనందున లీగువాదం త్రోసివేయబడింది. కాని, చర్చించి, చర్చించి పాకిస్థాన్ పదేండ్లలో వస్తుందని, తాత్కాలిక ప్రభుత్వంలో తమకు కాంగ్రెసుతో సమత్వంయిచ్చి (ప్యారిటి) ముఖ్యమైనశాఖలు దత్తంచేసి, ఇతర ముస్లింల చేరనీయమని అధికారులు వాగ్దానం చేసినారని జిన్నాచెప్పి వ్యతిరేకవాదాన్ని అణచినాడు. వీనికితోడు ఖలీ జుజ్జమాన (పూర్వం కాంగ్రెసు) త్రోసిపుచ్చడం ప్రభుత్వం పోరాటమే అనియు, దానికి సిద్ధముగాని లీగు, అందరి నవాబులు నవాబు జాదాలు (పుత్రులు) ఖానులు, ఖాను బహదూరులు కీనని ఒప్పుకోవాలనియు మందలించినారు. దీనివల్లనే జిన్నా అంగీకరిస్తూ, పైకి బింకాలుకొట్టినారు.

కాశ్మీర్ నాయకుడు అల్లామష్రూకీ - ఇందుపాకిస్థానంలేదనియు, పాకిస్థాన వాదంతో బలము చేకూర్చుకొనిన జిన్నాను పోరాడమనియు. పాకిస్థానంపై తిక్కి నెత్తురు చెమట కష్టన్లు చిందను తాను సంసిద్ధంగా వున్నాననియు లేకున్న జిన్నా పురోగమనాన్ని నిరోధించినట్లు ఎన్నబడుననియు సవాలుచేస్తున్నారు.

కాంగ్రెసువాదం,

భవిష్యత్ప్రణాళికలో ఎన్నిలోపములున్నను యీ పరిస్థితులలో ఇంతకంటె మంచిఅవకాశం దొరకదనియు కాంగ్రెసు సూత్రాలకు భంగకరమైన విషయాల సవరించమని కోరినారు. అందు ముఖ్యమైనవి.

బెంగాలులో యూరోపియులు కాన్స్టిట్యుయెంట్ అసెంబ్లీ ఎన్నికలలో పాల్గొనరాదు. దీనికి కొరలు కొంత సుముఖతజూపిరి.

నెహ్రూ అరెస్టు.



జవహర్లాల్ నెహ్రూను కాశ్మీర్ సంస్థానపు నిషేధాజ్ఞను వుల్లంఘించినందుకు 20 తేది అరెస్టుచేసిరి.

సంస్థాన ప్రజామండలి కార్యదర్శి శ్రీయుతగారిని గూడా అరెస్టుచేసిరి.

*

డా॥ రామమనోహరలోహియాగారిని మార్మగోవాలో పోర్చుగీస్ ప్రభుత్వ వుత్తర్వులనుల్లంఘించి వుపన్యసిస్తుండగా అరెస్టుచేసిరి.

రాష్ట్రాలు మొదటనే వర్గాలలోచేరకుండుటకు 19 వ సూత్రంప్రకారం హక్కువున్నది. కాంగ్రెసు తర్వాత విడిపోయ్యేహక్కువున్న మొదటనే చేరకుండేహక్కును ఏల ఉపయోగించుకోరాదు అని వాదన. యిది అంతగా బాధాకరమైనదికాదు.

సంస్థానప్రజలకు సరియైన ప్రాతినిధ్యముండవలెను. దీనికి తగినహామీ యింతవరకురాలేదు.

అత్యంతప్రధానమైన ఆక్షేపణ: రాజ్యాంగ నిర్మాణసభ కార్యక్రమాన్ని పూర్తిచేయుగానే బ్రిటిషుప్రభుత్వంతో సంధిచేసుకున్నామను అని మొదటి పరిశీలన. యీసభకు రాజ్యాధికారములేనందున పార్లమెంటు దయా దాక్షిణ్యంపైన ఆధారపడివుండుంది హైందవ స్వరాజ్యం. దీనికే అత్యుత్సాహపడివుండగా మంత్రులు-రాజ్యాంగ నిర్మాణసభ, పనిపూర్తిచేయగానే, అది బ్రిటిషు ప్రభుత్వానికి తృప్తినిగూర్చి, అల్పసంఖ్యాకులకు రక్షణలు ఏర్పరిచినవని వారికి నమ్మకంగలిగినప్పుడే అధికారం ప్రసాదింపబడునని వ్యాఖ్యానంచేసి, ఉత్సాహం భంగంచేసినారు.

దీనివల్ల—కాన్స్టిట్యుయెంట్ అసెంబ్లీ నిర్ణయాన్ని అమలు జరుపవలసినబాధ్యత బ్రిటిషు ప్రభుత్వానికి తొలగిపోతున్నది.

ఇక వారిదయ, స్వరాజ్య ప్రసాదన ఎంత కాలానికైన నెట్టవచ్చును. ఇంతవరకు పడిన శ్రమ వృధాకావచ్చును.

అల్పసంఖ్యాకుల పరిరక్షణకు వైమను కమీషను వంటి సంఘాన్ని నియమించక, మొదట అలస్యము లేదనిచూపి, దీనివల్ల స్వరాజ్యాన్ని వెనుకకునెట్టేస వారగుతున్నారు.

ఇంతవరకు యీ సందేహాలు ఏవీ నివర్తికాలేదు.

సడమంత్రపు రాజ్యం,

ఇవి ఇట్లు పరిశీలన విమర్శనకు పాల్పడుతూ వుండగానే కేంద్రంలో తాత్కాలిక జాతీయప్రభుత్వ విషయంలో రాజీకుదరలేదు.

లీగు:

అధికార శాఖలలో అధిక్యత ప్రాధాన్యము, కాంగ్రెసుతో సమత, అన్య ముస్లింలేకుండుట కోరింది. లేకుంటే నిరాకరణ అని యిర్కాయించింది. క్యాబినేట్లో 12 మంది వుండాలన్నది.

కాంగ్రెసు:

సమతకు చాలావక్కువగాలర్ధుతగిలింది. జాతీయ—కొరవ 3వ పేజీలో.

—కొరవ 3వ పేజీలో.

గిరిగారి నెల్లూరు ఆగమనం.

(మా విలేఖరి)

గంగపట్నం, ఇందుకూరుపేట, కోఆపరేటివ్ స్టోరుల ప్రారంభోత్సవం జరిపిరి. వ్యాపారస్థులకు మంచి మాటలు వినిపించిరి. మోటారు కార్మికులను సమరసంగా వ్యవహరించమని ఉద్బోధించిరి.

కాంగ్రెసుమంత్రి వి. వి. గిరిగారు (వరాహ వెంకటగిరి) 14 వ తేదీ ఉదయం బండిలో తెనాలినుండి వచ్చేశారు. స్టేషనుకు పట్టణపుర ప్రముఖులు వెళ్లి వారి నాహ్వానించి తీసుకొనివచ్చిరి. విద్యుంకుల రాఘవయ్య యింటివద్ద బస.

ఉదయాన్నే గిరిగారు, రాఘవయ్య, కార్యదర్శి వి. యస్. మూర్తి ప్రభృతులు కారులలో గంగపట్నం, ఇందుకూరుపేట, కొత్తూరు మున్నగు ప్రదేశాలకు వెళ్లిరి. అక్కడి వీరికి అఖండసన్మానం జరిగింది. గంగపట్నంలోను, ఇందుకూరుపేటలోను స్టోర్లయొక్క ప్రారంభోత్సవం జరిపిరి. గిరిగారికి కొత్తూరులోగూడా సన్మానం జరిగింది.

పత్రికాప్రతినిధుల సమావేశం.

గిరిగారు మధ్యాహ్నం పత్రికాప్రతినిధుల సమావేశంలో రాయలసీమాన్నిగూర్చి మున్సిపాలిటీ ఇతర దేశానికి సంబంధించిన పెద్దసమస్యని ఏటిపైన ప్రతివారు అభిప్రాయాలివ్వడంగాని, విమర్శించడంగాని తగదని, మన పెద్దవారే ఆవిషయాన్ని తేలుస్తారని చెప్పిరి. యినుము ఇక్కడ దొరకుతుంటే మద్రాసులోనే బ్లాక్ మార్కెట్‌లో అమ్మివేస్తున్నారనే ప్రసక్తిరాగా కంట్రోలువస్తువులన్నీ కో-ఆపరేటివ్ స్టోర్లద్వారానే అమ్మించుటనుగూర్చి కాంగ్రెస్ మంత్రివర్గం ఆలోచిస్తున్నదని, కో-ఆపరేటివ్ శాఖలో సమర్థవంతంగా పనిచేయవలెనని చెప్పిరి. బ్లాకుమార్కెట్ విషయంలో కొన్నవారు, అమ్మినవారు యిద్దరూ నేరస్థులైనందువల్ల, కొన్నవాళ్లు బయటపెట్టడానికి జంకుతారని చెప్పగా రహస్యాన్ని చెప్పినవారి పేర్లు బయటపెట్టకుండా వుండడానికి చూస్తామని చెప్పిరి.

గుమాస్తాల సభ.

సాయంత్రం రైల్వేబ్రిడ్జిదగ్గరనుండి ఊరేగింపుతో తీసుకొనిపోయిరి. రాఘవయ్యగారు సభాధ్యక్షతవహించిరి. గిరిగారికి సన్మానపత్రం సమర్పించబడెను. రాఘవయ్యగారు ఐక్యతగలిగి మీకష్టాలు తీర్చుకొనుటకు పాటుబడవలెనని చెప్పిరి.

గిరిగారు మాట్లాడుతూ మీసంఘానికి ఆఫీసునేర్పరచుకుని దానికొక గుమాస్తాను నియమించి వారికి మీరు న్యాయమగు వసతులకల్పించి, అప్డే మీరుగూడా యజమానుల దగ్గరనుండి కోరవలెను. సంఘముద్వారా మీకష్టసుఖాలను తీర్చుకొందురుగాక యని ముచ్చటించిరి.

వి. యస్. మూర్తిగారు హరిజన దేవాలయ ప్రవేశమునుగూర్చియు, పొట్టి శ్రీరాములుగారుచేసిన సేవనుగూర్చియు మాట్లాడిరి.

వ్యాపారస్థులసభ.

అధ్యక్షులెవరంటే గిరిగారే ముందువచ్చిరి. సభ ప్రారంభింపబడెను. కొల్లా సత్యంగారు గిరిగారికి సనితపత్రం సమర్పించిరి. గిరిగారు సభను ప్రారంభిస్తూ, ఇప్పుడే గుమాస్తాలసభలో వారిన్యాయమైన కోర్కెలగూర్చి మాట్లాడివచ్చానని, అధికలాభాలాశించకుండా దేశక్షేమాన్ని ధ్యానంలో వుంచుకొని వ్యాపారం సాగించి దేశాభివృద్ధికి పాటుబడవలెనని సెలవిచ్చిరి. యింతలో వానవల్ల సభఆగి మరునటి రోజు జరిగింది.

మోటారు కార్మిక మహాసభ

"కార్మిక సంఘాలను దినదినాభివృద్ధినొందించుకుంటూ, తమ న్యాయమైన హక్కులకొరకు పోట్లాడుతున్నట్లయితే ఆకార్మిక సంఘాల్ని బలపరచడం ప్రభుత్వవిధానో"మంటూ మద్రాసు కార్మికమంత్రి గిరిగారు 14 వ తేదీ ఆంధ్రరాష్ట్ర మోటార్ కార్మికుల ద్వితీయమహాసభను ప్రారంభిస్తూచెప్పారు.

సభకు శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు అధ్యక్షత వహించారు. సభ రాత్రి 7.40 గం. ప్రారంభమైంది. రెండుసంవత్సరాలనుండి మోటారుసంఘ కార్యకలాపాలను రాఘవయ్యగారు వివరీకరించారు.



గిరిగారి ఉపన్యాసం.

గిరిగారు మాట్లాడుచూ రెండుసంవత్సరాలనుండి మోటారుకార్మికులకుగా సంఘమేర్పరచుకొని తమ హక్కులను సాధించుకొనుటకు పూనుకోవడం ముదావహం. మీ న్యాయమైన కోర్కెలకొరకు సాధ్యమయినంతవరకు మీ అధికారులతో అనవసర కయ్యాలు పెట్టుకోకుండా, మధ్యవర్తిద్వారా పరిష్కారమయ్యే మార్గాలుచూడండి. మీకు మించిపోతే పై అధికారులద్వారానో, లేక మాద్వారానో మీయిబ్బందుల తీర్చుకోండి. మీయధికారులను గౌరవంగా చూచుటద్వారా మీసంఘాన్నభివృద్ధి చేసుకుంటూ, సాధ్యమైతే సంఘానికి భవనము, సంఘనిధి ఎక్కువగా పెట్టుకొని, కార్మికులకు ఇబ్బందివచ్చినపుడు వారిసంసారాన్ని పైకం మీసంఘం భరించేవిధంగా చేసుకోవాలి. సంఘాలు యీవిధంగావుంటే ప్రభుత్వం తప్పకుండా వాటిపురోభివృద్ధికి సహాయం చేస్తుంది అని అన్నారు.

వి. యస్. మూర్తిగారు

తరువాత గిరిగారి కార్యదర్శి వి. యస్. మూర్తిగారు మాట్లాడుచు కార్మికులకు కాంగ్రెస్ ఏం మేలు చేసింది, ఏమిచేయబోతున్నది అని ప్రశ్నించే ప్రబుద్ధులు చాలామందిపున్నారు. అటువంటివారికి తన కాలాన్నంతా కార్మికసేవకుపయోగించిన, పుపయోగిస్తున్న కార్మికమంత్రి గిరిగారే ప్రమాణమన్నారు. యిదివరకు కార్మిక మంత్రిగా వుండగా వారుచేసిన సేవను వివరించి చెప్పారు.

ఆతరువాత సినిమాలోనే గిరి, వి. యస్. మూర్తిగారలు కల్లావెంకటగారి వచ్చుకార్లో మద్రాసుపోయారు.

ఆతరువాత కవిగిరిడివిజన్ మోటార్ లేబర్ అధ్యక్షులు రావిపాటి మహానందగారు బస్‌సర్వీసుల పాలనంతా ప్రభుత్వం తీసుకోవాలంటూ తీర్మానం ప్రతిపాదిస్తూ దానివిలువనుగూర్చి వుపన్యసించారు. యింకా కొన్ని తీర్మానములు చేయబడినవి. తరువాత నూతన సంవత్సరానికి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

షరా:— గిరిగారి సంచారంలో మా ప్రత్యేక విలేఖరికి అవకాశం యివ్వనందునను, గిరిగారితో కూడా వెళ్ళివచ్చిన వెన్నెలకంటి రాఘవయ్యగారిని అడిగినా అక్కడజరిగిన విషయాలు చెప్పటకు నిరాకరించినందునను గిరిగారి సంచార విషయాలు ఇంతకంటె ప్రకటించుటకు వీలుకాలేదు. గాన పాఠకులు మన్నించ ప్రార్థన.

—సంపాదకుడు.

కొత్తయ్యరూల్సు ప్రకారం ఏర్పడిన కంట్రోలు వుత్తర్వులన్నీ పెట్టుబడు అలుకు రద్దుకాగలవు. కావున యేదేని యింకొకపద్ధరూపేణ అమలులో వుంచాలో మద్రాసు ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

గ్రంథసమీక్ష.

జాతీయపతాకం.

బొంబాయి జాతీయ యువజన సంఘంవారు ఆంగ్లంలో ప్రచురించిన కరపత్రముకు కోదాటి నారాయణరావుగారి తెలుగుఅనువాదం. దొరకుచోటు ప్రభాతపుస్తకశాల, ఖమ్మంమెట్టు (నైజాం) వెల 6 అణాలు. జాతీయపతాక పుట్టుపూర్వోత్తరాలు, పతాకప్రతిష్ఠ కాపాడుటకై జరిగిన మహత్తర త్యాగాలు చక్కగా చిత్రించబడినవి. విషయ ప్రాధాన్యంగల యీచిన్నపుస్తకం రాజకీయవిద్యార్థులకు సహాయకారిగవుండగలదు.

జాతీయ వాఙ్మయ కోశముకు నైజాం ఆంధ్రజాతీయ యువజన సంఘంవారు సమర్పించిన యీ నవకుసుమం అచిరకాలంలో పునర్ముద్రితమౌగాక యని ఆశిస్తున్నా. —సింహా.

మూలవ్యాధి

మూలవ్యాధులు, భగందరాలు, బాటీలు ఎంతకాలాన్నుంచివున్నా, ఏ పరిస్థితులలోనున్నా, ఆపరేషనులేకనే త్వరలో నెమ్మది చేయబడును.

డాక్టర్ : ధనంజయనాయుడు,

శిఖరంవారివీధి - నెల్లూరు.

నమ్మకమయిన నగలవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును.

హిందుస్థాన్ కోఆపరేటివ్ ఇన్స్యూరెన్సు సొసైటి లిమిటెడ్.

హెడ్ ఆఫీసు:—కలకత్తా

(స్థాపితము 1907)

అధ్యక్షులు,

శ్రీయుతులు యస్. ఆర్. సర్కార్

(మాజీ భారత ప్రభుత్వ వాణిజ్యసభ్యులు)

1945 సం.లో* క్రొత్తవ్యాపారము 12 కోట్లకు పైబడ్డది.

నెల్లూరు జిల్లాలో పనిచేయుటకు చదువుకున్న, సామర్థ్యంగల యువకులు కావలెను.

వివరాలకు

బ్రాంచి మేనేజరు — పోస్టుబాక్సు నెం 12, బెజవాడ.

లేక

శ్రీ సి. యస్. గుప్త, పెజస్సిం యిన్స్పెక్టర్, నాగులమిట్ట, నెల్లూరు.

విటా - అశోక

స్త్రీలపాలిటి వరప్రసాదిని

శ్వేత రక్తప్రదరములు, బహుటాలు, బహిష్టుబద్ధము, నడుమునొప్పి, నిద్రలేకుండుట బలహీనము, మొదలగు గర్భాశయవ్యాధుల కొగొట్టి టానిక్కుగా పనిచేయును.

వెల సీసా రు 2—8—0.

సి. ఆర్. గోపాల్ బ్రదర్స్


ట్రింకురోడ్డు-నెల్లూరు.

ఇన్ఫార్మల్ రేషను ఫారాలు - రిజిష్టర్లు.

ఫారం VII	(7)	రిటెయిల్ రేషను ఇండెంట్ ఫారాలు 100-కి	రు 1—4—0
ఫారం IV	(4)	రిటెయిల్ రేషనుకార్డు హోల్డర్సు 40 పేజీల పుస్తకం	0—8—0
ఫారం V	(5)	రిటెయిల్ రేషను సేల్సు రిజిష్టరు 100 పేజీల పుస్తకం	0—14—0
ఫారం IX	(9)	రిటెయిల్ రేషను స్టాకు రిజిష్టరు 48 పేజీల పుస్తకం	0—8—0
		దంపుడుకు పర్మిషను ఫారాలు 100-కి	0—6—0

దొరకుచోటు:— వి. వి. నాయుడు & సన్సు, ట్రంకురోడ్డు, నెల్లూరు.

బయోటోనా ←



మీ బిడ్డల ఆరోగ్యము, బలము సభివృద్ధిచేయుటకు యిది మంచి టానిక్. మంచి పటువరుసయేర్పడి బిడ్డలు చురుకుగానుందురు.

రాయ్ & కో., బొంబాయి 2.

For Sale! *For Sale!!*

"COLDWALL" Frigidaire.

(U. S. A.)

Purchased from M/s Richardson Cruddas.

Tip-Top Condition: In Perfect working order. Sealed unit may have to be replaced. Most Economical: about a unit per day. Used by owners only.

Open for inspection. Sold for Rs. 1750/- or nearest offer.

R. PATTABHI RAMA REDDY

LAXMI VILAS

Stonehousepet :: *Nellore.*

జమీందారీలను రద్దుచెయ్యాల;

పురిన్నీ అధికాహారోత్పత్తికి ప్రతిబంధకంగా వున్నవి గాన జమీందారీలను తక్షణపర్యగా కలెక్టర్ల పాలనక్రిందబెట్టి, ప్రభుత్వమే పెట్టుబడిబెట్టి సేటివసతుల బాగుచేయించి, కంచెలలో (బీళ్లలో) పశువుల ఉచితంగా మేపుకోనిచ్చి, పచ్చిమేరువు ఉచితంగా తెచ్చుకోనివ్వాల. హక్కులకోసంజరిగే వ్యాజ్యాలను పరిష్కారంగాకుండా నిలిపి పెట్టాల.

14 తేది నెల్లూరుజిల్లా జమీన్ రైతు సంఘంవారు నెల్లూరులో సమావేశమై యీ క్రింది తీర్మానములుచేసిరి.

నెల్లూరుజిల్లా జమీన్ రైతుసంఘ కార్యవర్గ సమావేశము 14-6-46 తేది నెల్లూరులో శ్రీ బెజవాడ పేరారెడ్డిగారి అధ్యక్షతను సమావేశమై యీక్రింది తీర్మానములు గావించిరి.

1. జమీందారీవిధానం రైతును, ఆర్థికంగా, సాంఘికంగా రాజకీయంగా కృంగదీయుచు అభోగతిపాలు చేయుచున్నదిగాన కాంగ్రెసుఎన్నికల ప్రణాళికలో సూచించినమేరకు జమీందారీవిధానాన్ని రద్దుచేయవలెనియూ, మరియు అధికాహారోత్పత్తికి కోహరమిచ్చుటకు తక్షణపర్యగా జమీందారీలను కలెక్టర్ల క్రిందనుంచి సేటివసతుల రిపేర్లు జరిగించాలనియూ, మరియు యినాంగ్రామాల విషయంలో ప్రత్యేక శాసనంలేకుండానే యీపద్ధతినే వర్తింపచేయాలనీ, ప్రస్తుతంరైతులపై హక్కుల విషయమైజమీందార్లు, యినాందార్లు కోర్టులలో తెచ్చివున్న వ్యాజ్యాలను యీ చట్టంవచ్చువరకు ఆపివేయించాలనియూ,

2. వెంకటగిరి జమీందారు రైతులపై అక్రమంగా క్రిమినల్, సివిల్ కేసులపెట్టి రైతులను కోర్టులకు రీటికి మాటికిలాగి వ్యవసాయపనులకు గూడా యిబ్బందికలిగించి బాధించుచున్నారు గాన, తక్షణం అధికార్లద్వారా రక్షణ కలిగించాలనియూ,

3. త్వరలో మద్రాసు మంత్రివర్గంవద్దకు రాయబారం వెళ్లవలెననియూ,

4. ఆహారం, గుడ్డలు, వ్యవసాయపనిముట్లు, సంపకంవిషయంలోను, బ్లాకుమార్కెటు, లంచాల నిర్మూలనలో ప్రధాని ప్రకాశంగారు ప్రవేశపెట్టదలంచిన సూచనలకీసంఘవారు సంపూర్ణ ఆమోదాన్ని తెల్పుచూ కార్యాచరణలో పుర్తిశ్యాలకు భిన్నంగాని విధంగా అములు జరిగించాలనికోరిరి.

ఈ తీర్మానములను రాష్ట్రకాంగ్రెసు, కిసాను కాంగ్రెసు సంఘంవారికిపంపి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఆచరణలో పెట్టించవలసినదిగా కోరడమైనది.

జమీందారీలు రద్దవుతాయి!

జమీన్ రైతులకు రాజేంద్రబాబుఅభయం

కాంగ్రెస్ఎన్నికల ప్రణాళికలో 'పరిహారమిచ్చి జమీందారీలను రద్దుపరచటం' అనేది ఒక హంశము. దీన్ని కాంగ్రెస్ మంత్రివర్గాలు అములు జరుపుతాయని ధైర్యంగా వుండవచ్చు. జమీందారీలరద్దుకు కాంగ్రెసు విముఖంగాదని గట్టిగాచెప్పగలను" (బీహారు రాష్ట్ర కాంగ్రెస్సంఘ సభలో ప్రసంగం.)

వెంకటగిరి లంచాలపాలనలో

వెంకటగిరి ఎస్టేటు పల్లెల అడవికి కందుకూరు ప్రాంతాలరైతుల ఆవులు ప్రతిసంవత్సరం మేతకు వస్తవి. ఆరైతులు ఆవుకింతని పుల్లరిచెల్లించి, పశువులనేల దరివగం తీసుకునే షరతులో మేపుకునే అలవాటు. ఇట్లానే కొన్నిసంవత్సరాలనుంచి జరుగుచున్నది. పోయినసంవత్సరంకూడా యీలాగే అగ్రిమెంట్లు జరిగినవి. కాని ఆపేర తమ సగలాగాన్ని జమీందారు వేలంద్వారా నాయుడుపాలెం గోపులు మున్యాలకు అమ్మినారు. పూర్వం రు. 15 లు వున్న పాట రు. 850/- క్రమంగా పోటీలమీద పెంచటం చేశారు. పేరవేలం పాటదార్లకు దఖల్తాఖీదు యివ్వడంలో పూర్తిఎరువు హక్కని వ్రాశియిచ్చారు. అందుపై సగభాగముగల ఆవులకాపర్లమాదని, పేరవేలందార్ల మాఅగ్రిమెంటుప్రకారం మాదని తకరార్లువచ్చారు. గ్రామస్థులంతా ఆవులకాపర్లతట్టూ, ఎరువుపాటదార్లతట్టు చేష్యారు రామపులునాయుడుగారి ముఖ్యులు తెలిపిగట్ల అగ్రామ ప్రయివేటు. రైటింగు జరుగుతుందని పోలీసులకిపోర్టు.పాదిరెవర్కులే విచారించి సామ్యపారంతేదని ఎరువుపాటదార్ల కనుకూలతీర్పు మొన్నజరిగింది. ఆవులకాపర్లవద్ద దాఖలాలిశాస్త్రులేదు. అగ్రిమెంటు నకలు యివ్వమంటే వృత్తత్యలేంది నసేమిరాఅన్నారు తహశీల్దారు. కారణమేం ఎటుక్కోవడ మెందుకు?

అంతన్యాయ మోహపాయంటి. కాలసర్పం నోటితెరచుకున్నా......లంచాలబాధపోదా? —గాకపాటి.

ఇనాం రైతులు.

దావులంరిపేరుకుగూడ ప్రభుత్వ గ్రాంటు యివ్వకుండా రైతుల కావులనుగూడా తమవేనని యినాందారులు అడ్డుపెడుచున్నారు.

మాకిగుంటము యినాంరైతులు 31-5-46 న దావులం గ్రాంటుకోరకు పెట్టుకొన్న అప్లికేషనులను విచారించడానికి స్పెషల్ రివిన్యూ ఇన్ స్పెక్టరు వచ్చారు. వెంటనే శ్రోత్రియందారులు విచారణలో జోక్యంగలిగించుకొని దావులను తమ అంగీకారము లేనిదే రిపేరుచేయుంచరాదనిన్ని, గ్రాంటుయివ్వరాదనిన్ని, తనవ్వంతకూడా అమలుపర్చారు. రివిన్యూ ఇన్ స్పెక్టరుగారు ఆయనిష్టానుకు శ్రోత్రియందారుగారుయిచ్చిన జవాబు సర్టిఫికెటుగాఎంచి పైభూమి దావిరైతుస్వాధీనములో ఉన్నవని, శ్రోత్రియందారు వ్రాసియిస్తేనేతప్ప, ఊరక గ్రాంటు యివ్వమునని అన్నారు. ఇందుకు శ్రోత్రియందారు స్వామి నెగ్గినం

...ను ఆనందించారు.

ఇందువలనకలిగేనష్టం యినాందార్లకుకాదు. ఇది ప్రభుత్వం తలపెట్టిన అధికాహారోత్పత్తికి విరుద్ధం. ఇందువల్ల ఆహారసమస్య పరిష్కారంకాదు. రైతు ఆర్థికంగా నష్టపడుతాడు. కావున ప్రభుత్వం వెంటనే జోక్యం కలిగించుకొని ఇనాంరైతుల దావులకు గ్రాంటు యిప్పించవలయునని నేను కోరుచున్నాను.

వి. వె. కోటారెడ్డి.



శాస్త్రీయమైన

భృంగామలకతైలం

కల్పాశ్రమము :: నెల్లూరు

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టర్ పిల్లా పాపయ్యా పాత్రుడు అండ్ బ్రదర్,

11, దక్షిణమాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవెల, తూర్పువీధి.

తిరుచినాపల్లి బ్రాంచి: 16, ఫుగీయిసెంట్రవీధి, తెప్పకుళం, P. O.

అన్ని మందులషాపులలోను దొరకును.

కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందమునొందుడు.

సువాసన సౌనగుటయందు అసమాన ఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేరుమాలుపై చల్లుకొనినచో చుట్టు ప్రక్కలనెల్ల మధుమధుర మనోహర వాసనను వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

Agents:— Anglo-Indian Drug & Chemical Co. BOMBAY 2.

సుధాచంద్రిక.

"అన్ని రోగములు అమృతమువలె తగ్గించును"

అన్నిచోట్ల దొరకును.

శ్రీనమూర్తం ఫార్మసీ, రాజమండ్రి.

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.

శ్రీ

దివాకర స్టోర్స్

ట్రంకురోడ్డు : : నెల్లూరు.

నెల్లూరు ముచ్చట్లు

బియ్యం యితరచోట్లకు లారీలలో పోతున్నందువల్ల, అవి రాత్రి పూటప్రయాణం చేస్తున్నందువల్ల అక్రమాలు జరుగుతున్నట్లు చాలాకాలంగా వార్తలొస్తున్నవి అవి ఏఅధికారి పట్టించుకోడంలేదు. రాత్రిపూట ప్రయాణాన్ని నిషేధిస్తూ, మధ్యలో వాటిని పాంతంగా చెక్‌చేసేట్లు కలెక్టరు శ్రద్ధవహించుకోవాలె.

* * *

గుడ్డలపంపకం రేషన్‌కార్డుల ఏర్పాట్లమూలంగా పేదలిక్కికి అందుతున్నమాట నిజమేగాని. ఐదారుకో లాటరీవేసి లాటరీకోవచ్చిన పనికిమాలిన గుడ్డనంతా పేదవాళ్లకంటగట్టడం చాలాఅక్రమం. బ్రంకురోడ్డులో జరగడంలేదుగాని బజారులో యీదుశ్చర్య జరుగుతున్నది. ఎవరిచ్చారీ అధికారం వీరికి? అసిస్టెంటు కమీషనరుగారూ! మీరుముందువెళ్లి దీనిని బంద్ చేయించండి.

* * *

భక్తివత్సలంగా రొద్దివనపుం నిమ్మహూరు కాల్వ ద్వారా మంత్రిమెడలో వెండిఒద్దారా అలంకరించిన 70 వారల జర్తరునూలు సుమారు ధనం 100 రూ. క్రయంచేసేది జిల్లా కాంగ్రెస్‌కమిటీకి పెండవలసి వుండగా. నిరంకుశవు అసిస్టెంటుమంత్రి రామయ్యగారు అపహరించడం ఏమంత సబబుగాలేదు. యీనాటికైనా కాంగ్రెసుకొప్పచెప్తారా లేదా కనుక్కోండి

* * *

గవర్నరుగారు వురుసుం గూమాయనుండి పైదాపురం, గద్ది, రేషన్‌షాపతా ఫి. మన్లిపూరిచెరువు తనిఖీ. రాపూరు దావలచెరువుచూడుట—రేషన్‌షాపు తనిఖీ—పొదలకూరు హోల్‌సేల్ రేషన్‌డిపో త ఫి చేసి మధ్యాహ్నానికి నెల్లూరు వస్తరు.

నెల్లూరులో సాయంత్రం పింగాణికంపెని. మునిసిపల్ ఆఫీసు. యస్. యస్. ఎస్. ఎస్. రైసుమిల్లు హాయిట కోఆపరేటివ్ హోల్‌సేల్‌స్టోర్సు స్టోర్‌హౌస్ పేటలో ఒకటిరెండు చిల్లర రేషన్‌షాపులు, సాయంత్రము రేషనింగ్ ఆఫీసు తనిఖీ, ఆతరువాత స్టేషనుకు వెళ్లి రాత్రి మద్రాసుపోతారు.

* * *

హోటళ్లలో కాయగూరలబోజనం 0—8—0. మాంసాహారులకు 0—10—0. నెలభోజనం కాయగూరలవారికి 20 రూ. మాంసాహారులకు 22½ రూ. లుగా నిర్ణయించారు. అరదాంతుపెట్టామని కొంతమంది ముందుకొస్తుంటే ఆసోసియేషన్‌వాళ్లు వాళ్లనుగూడా హెచ్చురేటుకేమార్పించారు. ఎక్కువబిల్లులు భరించవలసిన రైల్వే హోటల్‌వాళ్లే 0-6-6 కు భోజనం పెడ్తుంటే వీళ్లు ఎనిమిదణాలుచేయడం చాలాఅక్రమం. దీనివిషయం పబ్లిక్ అందోళనచేసి తగినచర్య పుచ్చుకోవాలె.

* * *

నాయుడుపేటలో గుడ్డలపంపకం విషయంలోపర్తకుల పంకుచితభావాన్ని కనపరచడం, ఎక్సైజ్ ఆఫీసరు అసమర్థతబాపడం, పోలీసు లాఠీచార్జీచేయడం. ఇందులో కమ్యూనిస్టులు నందుకోవడం, ఇదంతా చాలా అసత్యంగావుంది. తక్షణం అసిస్టెంటు కమీషనరుగారువెళ్లి ఇదంతా సర్దుబాటుచేయడం అత్యంతవసరం.

* * *

జిల్లాబోర్డు స్కూళ్లలో విద్యుచాలదన్న నెపంతో పెనకు హిందీని తీసివేశారు. యిప్పుడైనా మళ్లీ ప్రవేశపెట్టమని విజ్ఞప్తి చేస్తున్నాము.

* * *

ఒకజిల్లాబోర్డు ప్రెసిడెంటుగారూ! లక్షరూపాయలదాత నన్నపురెడ్డి శేషురెడ్డిగారి ఆయుర్వేదఆస్పత్రి ఏమైందీ. ప్రజాకార్యాల్లో యింత అలసత్వంవహించే జిల్లాబోర్డు ప్రెసిడెంటు యింకా అముల్లో వుండడం దేశదౌర్భాగ్యంగావుంటుంది.

* * *

యీ సంవత్సరం రెండవకారుకు వుత్తర్వులులేవని. ఒకసారుదలకు బదులు మరొకసారుదలం పారించుకున్నారని మొదలైన కారణాల్తో నార్మల్‌వాటర్‌రేటనే అపరాధాన్ని విధించి యున్నారు. అధికాహారోత్పత్తిచేయమని రైతులనొకమూల ప్రోత్సహిస్తూ, యీవిధంగా అపరాధం నెపంతో రైతులగొంతులు కొక్కడంమాత్రం సబబుగాలేదు. జిల్లా శాసనసభ్యులంతా ఒకదోట సమావేశంపై యిలాంటి అక్రమాలను పరిశీలించి ప్రభుత్వదృష్టికి తెస్తురుగాక యని కోరుచున్నాము.

* * *

కనుపూరుకాల్వ విషయంలో వాని ఆన్వేషణ వర్తిరాజుచ్చింకు ఎకరాకు 16 రూ. పంటున యివ్వమని నిర్ణయించారట. వరి పంవత్సరాలకుగా 4 సం. పండుతుండిన మెట్ట గ్రామాల రైతులు ఎకరాకు 16 రూ. యివ్వమంటే యీనాదాభూములమ్మినా అంతధర వస్తుందో, రాదోనే అనేపంశయంగావుంది. యిన్వెస్టిగేషనుకయ్యే ఖర్చులు ప్రభుత్వమే భరించాలగాని పేదరైతుల నెత్తినవెయ్యడంమాత్రం ఏమి సబబుగాలేదు. యింతా తవ్వక కాలవవస్తుందనే నమ్మకమున్నావుంటే కొంతమంటైన బాధపడుదుముగాని అనమ్మకం గూడ లేనప్పుడు అప్పుటస్తే అవకాశంలేనప్పుడు రైతులను కష్టపెట్టడం ఏమంత సబబుగాలేదు.

* * *

హోల్‌సేల్ కోఆపరేటివ్ స్టోర్సు ఎన్నికల్లో ఎ. సి. రెడ్డి అధ్యక్షులు. వంగల్లురెడ్డి ఉపాధ్యక్షులు. రత్నాకరరెడ్డిగార్ని కోశాధికారిగా యెన్నుకొన్నారు.

ల్యాండు మార్టిగేజ్ బ్యాంకి యెన్నికల్లో వంగల్లురెడ్డి అధ్యక్షులుగాను, వల్లపరెడ్డి ఉపాధ్యక్షులుగాను, రాజారాంరెడ్డి, పాశెపురెడ్డిగారలు సభ్యులుగాను ఎన్నుకొనెరి. వీరందరికి మా అభినందనాలు.

ల్యాండు మార్టిగేజ్ బ్యాంకి షైరుకు గిరాకిలేదు. కొంచెం గిరాకి గొట్టించండయ్యా.

* * *

వేమారెడ్డి శ్రీనివాసులురెడ్డిగారి మాతామహి 11 తేది చనిపోయినందుకు సానుభూతి.

అమాత్యుల ప్రణాళిక

రెండవపేజి తరువాయి.

ముస్లిం లేకుంటే కాంగ్రెసు హిందూసంస్థ అవిపించుకొంటుంది. జాతీయ ముస్లింల సక్షేటువదలి లీగు వర్యాదికారాన్ని అంగీకరించినట్లుంటుంది. ప్రభుత్వోద్యోగంలోవున్న ఇంజనీరు (పార్సీ- ఎర్రకోట విచారణలో ప్రాసిక్యూటరు) నియామకం అన్యాయమని వాదించింది. 15 మంది సభ్యులు కావాలన్నది.

40 లక్షల సిక్కులకు, అంతకంటే తక్కువగల క్రైస్తవులకు, లెక్క-కేరాని-పార్సీలకు ప్రాతినిధ్యమిచ్చి వీరందరికంటె ఎక్కువ సంఖ్యగల అంగ్లో ఇండియనులకు ప్రాతినిధ్యమేలేకుండుట అన్యాయమని నాయకుడు అంథోని వాదము.

8 కోట్ల ముస్లింలకు 5 స్థానాలు, 8 కోట్ల హరిజనులకు ఒకస్థానమని అంబేద్కర్—యింకా కాంగ్రెసు హరిజనుల విమర్శనము.

వైస్రాయి నిర్ణయము.

వైస్‌రాయి యీవాదాలువిని, 14 గురుగల క్రింది మంత్రివర్గాన్ని నియమించినారు.

కాంగ్రెసు: నెహ్రూ, పటేల్, రాజాజీ, హరికిషన్‌మెహతాబ్, రాజేంద్రప్రసాదు, హరిజన్ జగజ్జీవనరాం.(బీహారు కాంగ్రెస్‌హరిజన్ ఎ. ఎల్. ఎ.)

లీగు: జిన్నా, నవాబుజాదా, ఇస్మాయిల్‌ఖాన్, అబ్దుల్‌నిస్తార్, నాజిముద్దీన్.

క్రైస్తవ: జాన్ మత్తయి (బొంబాయి ప్రణాళిక సభ్యుడు) ఇంజనీరు(పార్సీ) బలదేవ్‌సింగు (సిక్కు)

యిది కాంగ్రెసుకు పెద్దదెబ్బ. నిరాకరించిన రాజ్యాంగనిర్మాణం అలస్యమగుటేగాక, రాష్ట్రీపాలన గూడ అంతరించవచ్చును. మరల కల్లోలము. అంగీకరించిన జిన్నావిజయము.

పైని కాంగ్రెసుకు 6. లీగుకు 5 స్థానాలిచ్చినా ఇందు సవర్ణహిందు లీగు ప్యారిటీవున్నది. కాంగ్రెస్ శరత్చంద్రబోసు. శ్రీమతి అమృతకౌర్, అంథోని, జాకిర్ హుసేనుల సూచించివుండినది.

వైస్‌రాయి బోసుకు ఇష్టపడకపోయినను, ఇప్పుడు మెహతాబ్‌బదులు ఆయనను వర్గంలోకి తీసికొనుటకు అంగీకరించినారు.

ఇవి తాత్కాలిక ఏర్పాట్లు. పాలాయమై. ముందు ఇవి హక్కులుగా ఏర్పడవులని వేవెల్ ప్రతిజ్ఞ.

ప్యారిటి కాంగ్రెసు యింతకుముందే సమ్మతించినది కాబట్టి రాజీకొరకు యిప్పుడు అంగీకరించినా జాతీయముస్లిం లేకపోవుటే చాల బాధాకరమైన విషయము.

జాతీయ ముస్లింల త్యాగము.

నిరాకరణ దుష్పలితాల నివారింపను, జాతీయముస్లింలు త్యాగంచేసి. ప్రస్తుతం పైరొంగి పోవడంకు ఒప్పుకొనుట ప్రశంసనీయము. దీనికి కారణభూతులైనవారు రాష్ట్రపతి అజాద్.

కాంగ్రెసు టికెట్టు యివ్వనందున. సరిహద్దులో లీగులోచేరి ఓడిపోయిన నిష్తారును ఇందు చేర్చడం తీవ్రవిమర్శనకు పాలౌతున్నది.

లీగులోనే. యు. పి. కి యిద్దరు (లియాఖత్- ఇస్మాయిల్) కొత్త నిస్తారుకు అవకాశంకలిగి, పంజాబు నూనుకు చోటులేకపోవడం చాలా అసంతృప్తికరంగానేవున్నది.

నేటికి లీగునిర్ణయము, కాని కాన్‌స్టిట్యూయంట్ అసెంబ్లీలో కాంగ్రెస్‌మాట నెగ్గగలదని వుందుట.

26 తేది ఢిల్లీలో ప్రభుత్వస్థాపన జరుగుతుంది.

సామరస్యంకొరకు కాంగ్రెసు చాల ఉదారభావము చూపించి,

ఇట్టి ఔదార్యమే ఇంతవరకు ముస్లింకోరికల పెంచుతూవచ్చింది.

సిక్కులు నిరాకరించవచ్చును.

సిక్కుల పంథ్—యీ ప్రణాళికవల్ల సిక్కులు సదా ముస్లిములక్రింద దాస్యంతో వుండవలసి వస్తుందని, తమకు వేరేరాష్ట్రము ఇవ్వమనికోరుతు రాయదారులు దీనికి అంగీకరించనిచో ఒక పెద్ద వుద్యమము లేవదీయవలెనని సంకల్పించుకొని యున్నది.

కాబట్టి యీవిషయం తేలేవరకు బలదేవుసింగు వైస్‌రాయి ఆహ్వానమును అంగీకరించుటకు తెలియకున్నది.

నెహ్రూ—కాశ్మీరయాత్ర—అరెస్టు

ప్రతిష్టంభనము.

ఆమోదమునకు సిద్ధమైన తీర్మానము వ్రాసియిచ్చి నెహ్రూ కాశ్మీరముపోగానే, ఇక్కడగాంధీజీ. ఇంతటిరు నియామకమును, జాతీయముస్లిం లేకపోవుటను గూర్చి తీవ్రంగా విమర్శించి అంగీకారమును నిరోధించినారు. నెహ్రూ నిషేధాజ్ఞనుల్లంఘించి కాశ్మీరములో బంధింపబడియున్నారు. అదికాక కాంగ్రెసు కోర్కెల తీర్పన లీగు వ్యతిరేకించును. ఇప్పుడున్న ప్రక్రియకే లీగునాయకుడు జిన్నా కట్టిగట్టి, తానే అంగీకరించననియు, మాటయిచ్చినట్లు ప్యారిటీలేదనియు, ఇంకాకొన్నిసందేహాల నివృత్తినికోరుచూ వైస్రాయికి లేఖవ్రాసినారు.

తిరిగి ప్రతిష్టంభనము ఏర్పడినది.

కాంగ్రెసు అంగీకరించనిచో మూలసూత్రాలే నాశనమగును. లేకున్న మరల కల్లోలము—రాజ్యాంగ ప్రణాళిక అలస్యంకావచ్చును.

తుదినిర్ణయమువట్లుండునోవూహకుఅందుటలేదు.

బహుశా, చివరకు లీగో—కాంగ్రెసో తాత్కాలిక ప్రభుత్వంలో పాల్గొనును.

తరుణీ సామేనదాల్చి నద్వైతసిద్ధి
నతివ కౌగిటబొడిసి స్వీయానుభవము
ఘనము, ఘనమనిచాటు శృంగారయోగి
కరుణనేలుత మిమ్ముధూవరుల నెపుడు.



వరుడు : రాయవరపు దేశాయిపంతులు,　　వధువు : సువర్ణాదేవి.

బొంబాయి "వైమ్సు ఆఫ్ ఇండియా" ప్రధానరిపోర్టరు భైరవరపు హనుమంతరావుగారి పెద్దమ్మాయి చి॥ సౌ॥ సువర్ణాదేవిగారికిని—రాయవరపు వెంకట్రావుగారి పుత్రులు ఆయుష్మాన్ దేశాయిపంతులువారికిని 21-5-46 తేదిన బొంబాయిలో జరిగిన పాణిగ్రహణ మహోత్సవం.

బజారు ధరలు

మొలగొలుకులు పుట్టి ౧-కి	రు	౧౫౩—౦—౦
ఉలవలు	రూను ౧-కి	౨౦—౪—౦
నువ్వులు	,,	౨౪—౦—౦
పెసలు	,,	౨౩—౦—౦
బంగారు సవర	రు	౬౭—౧౨—౦
వెండి తు. ౧కి		౧—౧౩—౦

కడపటి వార్తలు

తిరిగి త్రాగుబోతునిషేధాన్ని చిత్తూరు, కడప, సేలం. వుత్తరార్కాడుజిల్లాలలో అక్టోబరు 1 తేదినుండి అమలువరచనున్నది ప్రభుత్వం.

27 తేది సమ్మె జరగదు.

రైల్వేబోర్డు ఫెడరేషన్‌వారి కొన్ని కోర్కెలను తీరుస్తామని చెప్పిన హామీ మీద రేపు 27 తేదిన సమ్మెను ఆపివేశారు.

కుష్టు, బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు, గ్యారంటిచికిత్స. క్యాటలాగుకు ఉచితము. జి. వి రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో., (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

9000 కేసులు నయమైనవి

టాన్‌సినాల్

TONSINOL



గొంతుకండలకు (టాన్‌సిల్సు) కత్తికోతలేనిమందు

40 రోజులకు రు 9. 20 రోజులకు రు 6.

టాన్‌సినాల్ అన్ని మందులషాపుల్లో అమ్ముతుంది.

టాన్‌సినాల్ లేబరేటరీస్, 53, గోవిందప్పనాయకన్‌వీధి, జి.టి. మద్రాసు

రంధ్రాన్వేషి

* మదరాసు కొత్త మంత్రులు.
* నెల్లూరుకు గిరిగారి రాక
* చక్కెర పంపకం
* ఇండ్ల సామగ్రి

—————————— హేళికుడు.

కొత్తమంత్రులు.

ప్రకాశం ప్రకాశంగారు రెండునెలలదుగాలిలిసి మిగత యిద్దరు మంత్రులను–విక్కిని వీరాస్వామి, రాఘవ మేనమలను. నియమించగలిగినారు. అయితే రాఘవ మేనణాను నియమించినందున క్యాబినెట్‌లో ప్రధానికి బలంవచ్చింది. మాధవమేనణాను నియమించి వుంటే ఎల్లప్పుడు కామరాజు దయాదాక్షిణ్యంమీద ఆధారపడవలసివచ్చేది. తానుకోరిన మాధవమేనణాను చేయక అలసించినందులకే తెక్కిదిని ఓడించిన మదనకామరాజు చిక్కులుతేకుండామానుతాడా? యీ విషయం ముందుముందు చూడవలసివున్నది. హైకమాండును ధిక్కరించిన వీరు స్థానికంగానైన. అల రును తెనుగువారినందరినైనా సర్దుకోని అధికారాన్ని దిట్టపరచుకోలేక పోతున్నారు. కాబట్టి ప్రకాశంగారిది యుక్తిలేని ధైర్యం అంటారు.

మంత్రుల నియామకం నమ్మకొన్నవారికి గుణపాఠం నేర్పింది. ఆత్రుతలాడిన దామిసీను, ఆశతో పడియుమార్చిన చంద్రమౌళి పిడుగుదెబ్బతిన్నారు. పాపం! టి. ఎణా. రామకృష్ణారెడ్డి భగ్నమాంధంతోనే కలువరించి మరణించినారంటారు.

గిరిగారిరాక!

మంత్రి గిరి, వియ్యంకుడు రాఘవయ్య సారధ్యాన రాయాకాలో 12 గంటల మెరుపుయుద్ధం చేసిపోయినారు. కుక్క నంతతుపోయినట్లు అని తురుగంటివారి చిన్నోడు అన్నది కటువైనా నిజమైనవిషయమే! నిలకడిగా మంత్రులు ప్రచారంచేస్తే లాభంగాని దీనివల్ల "అబ్బా! రాఘవయ్య మంత్రులవుత్సవం జరిపినాడు" అని అనిపించుకోవడంతప్ప విశేషం ఇందులేమీలేదు.

లాభంలేకపోగా మొన్న కొన్ని అపచారాలు జరిగినవి. పరికించండి:

వాణిజ్యసభలో, రాఘవయ్య.టైం అయిపోయిందిఅనగానే, సభవారితో వాలాయముమాటలైనా పలుకక మంత్రి, మధ్యలేచిరావడం సభ్యుల నొవ్వజేసింది.

నాయకులు వ్యక్తులయిండ్లలో దిగరాదని తప్పెలగొట్టిన రాఘవయ్యగారు అధికార లాంఛనాలతో వచ్చిన మంత్రికి (బంధువు కావచ్చును!) తనయింట్లో ఎట్లా విడిదిచేయించినారు? యితరులు రాఘవయ్య యింటికి ఎట్లారాగలరు? వచ్చిన కొందరిని అవమానించినారుగదా! (ఒక బస్ డ్రైవరును మందలించి మందలింపబడినారు రాఘవయ్యగారు)

ఇదిగాక, కిరోసిన్ పర్మిట్లు పోయినవారినిగూడ మంత్రితో చెప్పుకోమనడం విపరీతంగా తోచడంలేదా? ఇదే రాఘవయ్యగారు కొన్నవార రైతుల విజ్ఞప్తులతోవస్తే. గోపాలరెడ్డితో చెప్పుకోండి అని కసరి తరిమినవారు, గిరిగారికి సంబంధించని విషయాలన్నిటిలోను ధాయదారాలను తామ వ్యయంగా తీసుకొనిపోవడంలో ఏమైనా అర్థంవున్నదా? ఏకాలవారు ఆకాలమేగదా! అన్నీ ఒకరితో చెప్పుకోవడం అవహాస్యంగావుండదా? మంచిసేవ చేయదలచుకొన్నవీరికి ఏ పార్టీలేమయినా లేవేమి?

గిరిగారి యీరులో ఇంకొకవిశేషం: రా. బహదూర్ పొణకా గోవిందురెడ్డిగారి "అప్పటి కాదు" కాంగ్రెస్ జండాతో జ్ఞానస్నానం (బ్యాప్టిజం) పుచ్చుకొన్నది. గిరిగారికి క్రొతల యివ్వమని కాంగ్రెసువారిని రాఘవయ్యగారు ఇల్లాగూడ ఒకదెబ్బ కొట్టినారన్నమాట!

మనలోమాట! యీపర్యటన సందర్భంలో ఏదైన ధనం వసూలు చేయబడిందా! అయితే ఎంత? ఎందుకు? చెప్తారా?

* * *

చక్కెరపంపకం.

పట్టణంచక్కెరపంపకంలో అనవసరమైనగొడవ జరిగించినారం. కొత్తమార్పుతన్న వసతుల చెడిప్రజల కష్టాలపాల్జేసింది. ఆ త్రైవరపు వెంకట్రామిరెడ్డిగారు నెలకోటాలయిన 607 బస్తాలనేగాక, స్వప్రయత్నంతో స్పెషల్‌కోటాంతెప్పించి నెలనెలకు 800 బస్తాలకుపైన పంపకం చేస్తుండినారు! చక్కెరకు కరవేలేదు. బ్లాకుమార్కెటుచేసినాడని ఆయన పరమవిరోధులుగూడ అనలేదు. ఇకఎందుకు వారికి ఏతెప్పి తీసివేసినారో సామాన్యులకు అర్థంకావడంలేదు.

ప్రస్తుతపు డిస్ట్రిబ్యూటర్ అయిన కో. ఆ. హోల్‌సేల్ స్టోర్‌వారికి దబ్బుకట్టి నెలఅయినా సరకురాలేదు. పాతస్టాకునే రేషన్ చేస్తున్నారు. కాని, పెండ్లిండ్ల హడావడికాలం అయిన ఏప్రెల్–మే–జూనుల్లో నెలకు 200 బస్తాలకంటె ఎక్కువపంపకం కాలేదంటే ప్రజలు ఎంతబాధపడివుంటారో వూహించండి. ఈనాడు ఏ హోటల్లోచూడండి, ఏ యింట్లో చూడండి బెల్లపుకాఫీ త్రాగుచున్నారు.

ప్రభుత్వం యుద్ధంలోచేసిన వ్యాపారాలు-ముఖ్యంగా, చెడిపోయే ఆహారపదార్థాల వ్యాపారాలన్నీ నష్టపడి, సరకు చెడిపోయింది. ప్రభుత్వానికి అలవాటుపడిన 'రెడ్ టేపిజంకు' వ్యాపారానికి చాలా దూరమైన విషయం. అనుభవానికివచ్చిన ఈవిషయాలతో వ్యాపారాన్ని మంచివారైన ప్రవేటు వ్యక్తులచేతనే బెట్టి, కట్టుదాట్లతో నడిచేటట్టుచూస్తే బాగుంటుందని అనిపిస్తుంది.

ఇండ్లసామగ్రి.

యుద్ధంవిరిచిపోయి చాలాకాలమైనా, సిమెంటు-ఇనుము-కలపలకు కంట్రోలులు తొలగిపోయినా ఈ వస్తువులు మార్కెటులో కనబడకపోవడానికి కారణమేమో అధికారులు విచారించినారా? యుద్ధానంతర పునర్నిర్మాణంలో భవననిర్మాణం ప్రధానమైనది. ఏడేండ్లుగా ఇది నిలిచిపోయియుండినది. కనీసపు అవసరాలకే గృహవసతులు చాలడంలేదు. వ్యాపారులు ఇనుమువగైరాలను,గమ్యస్థానాలు చేరకముందే అమ్మి, బ్లాక్‌మార్కెటుకు పంపుతున్నట్లు వార్తలు. ఎవరికోటానువారు సక్రమంగా పంచుతున్నారో లేదో చూడడమే అధికారులపనిగా అనుకొంటే ఈవ్యాధి కుదిరిపోతుంది.

* * *

"యీమధ్య ప్రభుత్వం కామశాస్త్రాలమీద అంత తొలగించినారటనే"

"అవును! రేషనుదినాలలో అంతగా భయంలేదనుకొన్నారు కాబోలు."

* * *

మేజిస్ట్రేటు నిందితునితో: 'నీవు పాలలోనీళ్ళుపోసి అమ్మినందులకు రు 50 లు జరిమానావిధిస్తున్నా.'

నిందితుడు: 'నేను మీరు అన్ననేరం చేయలేదు.'

మేజి: 'మరి?'

నింది: 'నీళ్లలో పాలుకలిపి అమ్మినానేనరా.'

నెల్లూరు సబ్ కోర్టులో
ఓ. ఎస్. నెం 104/44. ఇ. పి. 138/45.

వాది: తూపిలి శ్రీనివాసులురెడ్డి మైనరు అయినందున గార్డియన్ తాత గుండాల వెంకటసుబ్బారెడ్డి

ప్రతివాదులు: 1. తూపిలి కాశిరెడ్డి వగైరాలు

ఈనెంబరున యిందు క్రింద వివరించినషెడ్యూలు దాఖలా స్థిరాస్తిని నెల్లూరు జిల్లాకోర్టువద్ద 24-6-46 తేదిన బహిరంగమైన యీలం జరుపబడును. గాన ఎల్లరికి తెల్పడమైనది.

షెడ్యూలు

నెల్లూరు రి. డి. యిలాకా నెల్లూరు తా॥ నెల్లూరు స. రి. లో చేరిన కోడూరు 1 ఫో విల్లు గ్రామంలో 1 వ ప్రతివాదికి హక్కు అనుభవముగల నె 59 రు పట్టాదాఖలా సర్వే

109/డి.	మాగిలి 0.59	ల్లు	శిస్తు	4— 9—0
110/ఎ.	డిటో 1.53		—	11—12—0
113	డిటో 0.64		—	4— 0—0
109/బి.	డిటో 0.50		—	3—14—0
112/బి.	డిటో 0.12		—	0—12—0
112/ఎ.	డిటో 1.78		—	11— 2—0
114/2	డిటో 0.73		—	4— 9—0
కుల్లు	5.89 ఖ్లలో			

యీనెంబరు డిక్రి ప్రకారం యీనెంబరు వాదిభాగంపోను సమిష్టిన సగం యె 2.04½ సెంట్లుమీద నెల్లూరు సబ్‌కోర్టు ఫయిల్‌లో ఓ. ఎస్. 80/44 దున కొంచి వుంచె Mantairce వార్డికి లో ల రి క్రయం రు 300—0—0

పి. వి. కృష్ణయ్య. వాది-ప్లీడరు.

నెల్లూరు జిల్లా కోర్టులో
ఓ. పి. నెం. 47/46 రు.

నోటం రాజగోపాలుశెట్టి పిటిషనరు.

లేటు నోటం చినరామస్వామిశెట్టి తే4-2-46దిన చనిపోయినందున, అతనితాలూకు డి. పి. డిప్లమ్. డిపాజిట్టునకుగాను తనకు వార్సు సర్టిఫికేటు యివ్వవలసినదిగా పిటిషనరు కోరియున్నారు. ఇందుకు ఎవరికైనా ఆక్షేపణయున్నయెడల తే 25-6-46 దిన కోర్టులో మనవిచేసుకోవచ్చును.

నెల్లూరు
15-6-46

వేలమూతల సుబ్బరాయుడు.
పిటిషనరు అడ్వొకేటు.

నెల్లూరు సబ్ కోర్టులో
O. S. No 39/29 E. P. No. 85/42

యిప్పగుంట బాలసుబ్రహ్మణ్యం వాది.

1. యిప్పగుంట లక్ష్మీనరసింగరావు 2. యిప్పగుంట రామమూర్తి ప్రతివాదులు.

సదరు నెంబరులో మీకాయీకు ఈక్రింద వుదహరించిన షెడ్యూలుదాఖలా ఆస్తిని నెల్లూరు జిల్లాకోర్టువద్ద తే 24-6-1946 దిన బహిరంగమయిన వేలం వేయబడును.

ఆస్తివివరం.

నెల్లూరుజిల్లా కావలితాలూకా, ముంగమూరుగ్రామంలో కోరుమాగాణి సర్వే 426/1 దులో Claim Petition వల్ల allow కాబడిన ఆస్తిలోను కొరవ యె. 0.40 క్రయం రు 300-0-0 సర్వే 580/1-2 A యె 0-54 సెంట్లు-క్రయం రు200-0-0

యిప్పగుంట బాలసుబ్రహ్మణ్యం. వాది.

Bita Caffin *Stops Fever & Head ache*

బీటా - కాఫిన్

అన్ని తలనొప్పులకు, జ్వరానికి

3 బిళ్లల పొట్లం 1 అణా.

Bita Lax A Sweet Chocolate Vegetable

చాక్‌లెట్ భేదిమాత్రలు

2 బిళ్లల పొట్లం 1 అణా..

వాడుకొను విధం పొట్లంలోపల వుండును.

అన్నిచోట్ల దొరకును.

జీవమిత్ర సీసా 1-కి రు. 1—8—0

పల్చనైన యింద్రియము గట్టిపర్చి బలము కాంతి వీర్యవృద్ధి సంభోగశక్తి నిచ్చును.

యస్. వి. శాస్త్రి అండ్ కో,

ముప్పవరం, పెరిదేపిపోస్టు. (వయా) ఒంగోలు.

పక్షవాతమునకు-

PARALYSIS CURE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అవ్యాధి బారనుండి మిమ్ము విముక్తులచేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 7—0—0.

డాక్టరు బొమ్మా కేశవులు

(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

నెల్లూరు క్రొత్తహాల్లో 3-వ వారం

—————— ప్రతిభావారి ——————

ముగ్గురు మరాఠీలు

డైరెక్టరు: ఘంటసాల బలరామయ్య.

★  ★

— తారాగణం —

కన్నాంబ	....	జి. వి. సుబ్బరావు
కుమారి	...	సి. హెచ్. నారాయణరావు
కమలకుమారి	...	జి. నారాయణరావు
రాజరత్నం	....	గాదేపల్లి రామయ్య
సౌదామిని	....	నాగేశ్వరరావు

Printed and Published by N. V. Rama Naidu, at the Zamin Ryot Power Press, Danduvari Street, Nellore.